


మన ఊరి NEWS

మన ఊరి న్యూస్ దిన పత్రికలో
మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్
కావలెను మరియు రిపోర్టర్స్ కావలెను
కాల్:8074094100

2024 జూన్ 8 శనివారం | ●బులిటెన్ | ●పేజీలు 4 | ● | ●తెలంగాణా & ఎ పి | ● www.manavoorinews.com

# ఆదాయం పెంచడానికి మార్గాలు అన్వేషించండి.వివిధ శాఖల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.సమావేశానికి హాజరైన మంత్రులు పొంగులేటి, జూపల్లి, పొన్నం



| జూన్ 7 న్యూస్ హైదరాబాద్

మన ఊరి న్యూస్ జూన్ 7: రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమీక్షించారు. సమావేశంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా గత రెండు ఆర్థిక సంవత్సరాల ప్రగతిని సమీక్షించారు. ఆ తర్వాత బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు నెలలు కనబరిచిన పనితీరును సమీక్షించి ఆయా శాఖల్లో పనితీరు మెరుగుపరచుకోవడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేసుకుని ఏటువంటి లీకేజీలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఎన్ఫోర్స్ మెంట్ విభాగాన్ని పటిష్టపరిచి బడ్జెట్ అంచనాలను అందుకోవాలని వివరించారు. ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ టాక్స్ విభాగాల్లో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ ప్రస్తుతం వివిధ బ్యాంకులు, సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేటును సమీక్ష చేసుకొని, తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయింపు చేసుకుని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇటీవల సింగరేణిలో చేసిన ఈ ప్రయోగం ద్వారా వందల కోట్ల ప్రయోజనం చేకూరిన విషయాన్ని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులకు వివరించారు. LRS దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్నాయి, ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే ఈ ప్రక్రియ ప్రారంభమైన ప్రగతి లేకపోవడానికి కారణాలు డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసి ఖజానాకు అదనపు ఆదాయం సమకూర్చాలని కోరారు. పూర్తిగా అర్హత ఉన్న స్థలాలకే ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం (LRS) అమలు చేయాలని, ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఈ పథకం కింద ప్రయోజనం పొందే ప్రమాదం పొంచి ఉందని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ పథకాల ద్వారా నిర్మించిన ఇల్లు, వచ్చిన ఆదాయం వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ విక్రయించని ఇల్లు, ఇళ్ల స్థలాలు వాటి పరిస్థితిని సమీక్షించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్యుడు సంతృప్తి చెందడమే ప్రధాన లక్ష్యమని అధికారులకు సూచించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్ధతిని ఆచరణలో పెడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అమలు చేస్తున్న ప్యాకేజీల ధరలకే ప్రైవేటు ఆసుపత్రిలో ఆయా చికిత్సలు అందించేందుకు వారిని ఒప్పించాలని, ఈ పథకం సామాజిక బాధ్యతలో భాగమని వారికి వివరించాలని, వారితో చర్చలు జరపాలని డిప్యూటీ సీఎం అధికారులను కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ శ్రీదేవి, రవాణా శాఖ కమిషనర్ బుద్ధ ప్రసాద్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం మరమ్మతు పనులు వేగవంతం చేస్తాం:మంత్రి ఉత్తమ్



మన ఊరి న్యూస్ జూన్ 7: కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలను గత ప్రభుత్వం బయటపెట్టలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. అధికారులతో కలిసి ఆయన సుందిళ్ల బ్యారేజీని పరిశీలించారు. కాళేశ్వరం పునరుద్ధరణపై దృష్టి సారించామని, వర్షాకాలం వస్తుండడంతో మరమ్మతు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు.సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ డ్యామేజ్ అయ్యాయని, వాటి పనుల్ని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి అప్పగించినట్లు పేర్కొన్నారు.

# మోడీ ప్రమాణ స్వీకారోత్సవానికి 8000 మంది



మన ఊరి న్యూస్ జూన్ 7 న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేత నరేంద్ర మోడీ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి సిద్ధమవుతున్నారు. భారత ప్రధానిగా ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమం జూన్ 9 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరగనుంది.శుక్రవారం బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్(ఎన్డీఏ) కూటమి సమావేశంలో మోడీని పార్లమెంటరీ నేతగా ఎన్నుకుంది. దాంతో ఆయన మూడోసారి భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు మార్గం సుగమం అయింది. హ్యాట్రిక్ విజయంతో వరుసగా మూడవసారి దేశానికి ప్రధాని అవుతున్న నేపథ్యంలో నరేంద్ర మోడీ తన ప్రమాణ స్వీకారానికి పారిశుధ్య కార్మికులు, వైద్యులు, కళాకారులు, సాంస్కృతిక ప్రదర్శనకారులు, ప్రభాశీలులు సహా వివిధ రంగాలకు చెందిన 8,000 మంది వరకు హాజరు కానున్నట్టు భావిస్తున్నారు. అలాగే, 'వికసిత్ భారత్ అంబాసిడర్లు 'గా వందే భారత్, మెట్రో రైళ్లలో పనిచేస్తున్న రైల్వే ఉద్యోగులు, ప్రభుత్వ లబ్ధిదారులు కూడా హాజరు కానున్నారు. ప్రత్యేక అతిథుల జాబితాలో గిరిజన మహిళలు, పారిశుధ్య కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు, సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో పాల్గొన్న కార్మికులు కూడా ఉన్నారు. గతేడాది ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో ఉన్న సిల్క్యారా సొరంగం కూలిన ఘటనలో చిక్కుకున్న 41 మంది నిర్మాణ కార్మికులను రక్షించడంలో శ్రమించిన ర్యాట్-హోల్ మైనర్‌లను కూడా ప్రధానమంత్రి కార్యాలయం అధికారులు ఆహ్వానించారు. అతిథుల జాబితాలో బీజేపీ జాతీయ ఆఫీస్ బేరర్లు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ(ఎన్ఈసీ) సభ్యులు, ఔట్‌గోయింగ్ పార్లమెంటేరియన్లు, జిల్లా అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్‌సభ ఇన్‌ఛార్జ్‌లు కూడా ఉన్నారు. వివిధ మతాలకు చెందిన 50 మంది ప్రముఖ మత పెద్దలకు కూడా ఆహ్వానం అందింది. పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డు గ్రహీతలతో పాటు దేశానికి, సమాజానికి సేవలు చేయడం ద్వారా మోడీ 'మన్ కీ బాత్'లో పాల్గొన్నవారు కార్యక్రమానికి విచ్చేయనున్నారు."ప్రపంచ నేతలు"మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రపంచ నేతలు కూడా హాజరు కానున్నారు. వారిలో 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానం కింద ప్రభుత్వం బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే రానున్నారు. అలాగే, నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహాల్, భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్, మారిషస్ పీఎం ప్రవింద్ జుగ్నాథ్, సీషెల్స్ వైస్-ప్రెసిడెంట్ అహ్మద్ అఫీఫ్‌లకు ఆహ్వానం అందింది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మయిజూ ముఖ్యమైన ఆహ్వానితులుగా ఉన్నారు.



# మూడోసారి ఎన్ డి ఏ ప్రభుత్వ ఏర్పాటుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గ్రీన్ సిగ్నల్

మన ఊరి న్యూస్ జూన్ 7 న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ నరేంద్ర మోడీ అయ్యారు. ఇటీవల గెలిచిన ఎన్డీఏ ఎంపీలతో కలిసి శుక్రవారం రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన మోడీ. తనను లోక్ సభ పక్షనేతగా ఎన్డీఏ మిత్రపక్షాలు ఎన్నుకున్న తీర్మానాన్ని సందర్భంగా ద్రౌపది ముర్ముకు అందించారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని మోడీ రాష్ట్రపతిని కోరారు. ఎన్డీఏ మిత్ర పక్షాల తీర్మానాన్ని పరిశీలించిన ద్రౌపది ముర్ము అనంతరం.. మోడీని కేంద్రంలోని మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆహ్వానించారు.దీంతో జూన్ 9 న మూడోసారి భారత ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మోడీతో పాటు పలువురు కేబినెట్ మంత్రులు కూడా ప్రమాణం స్వీకారం చేయనున్నారు. కాగా, ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి 290 ప్లస్ సీట్లు సాధించి హ్యాట్రిక్ కొట్టిన విషయం తెలిసిందే.



## వరదల వలన ప్రాణనష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సీతక్క

మన ఊరి న్యూస్ జూన్ 7 ములుగు:వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు అనేక గ్రామాలు నీట మునిగి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి.ఈ ఏడాది ఎలాంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఉన్న చెరువులు కుంటలు పరిశీలించి ఏమైనా మరమత్తులు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే డీఎంఎఫ్ట్ నిధులు మంజూరు చేస్తానని అధికారులకు సూచించారు.కరకట్ట నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలి గోదావరి జంపన్న వాగు ఉధృతి మూలాన గత ఏడాది అనేక గ్రామాల్లో నీరు చేరి ముంపుకు గురైన పరిస్థితి నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముంపుకు గల కారణాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి అని అధికారులకు సూచించారు. మారేడు గుండ చెరువు కట్ట నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అందరూ పని చేయాలని అధికారులకు సూచన చేశారు.

## గుంటి జంగయ్య కాలనీ నందు పర్యటించిన ఎమ్మెల్యే సీ.సీ.రోడ్డు పనుల్లో ఎక్కడ ఇబ్బందులు లేకుండా పనులు చేయాలి



| జూన్ 7 న్యూస్ ఎల్బీనగర్

మన ఊరి న్యూస్ ప్రతినిధి మురళీ మోహన్ గౌడ్: జూన్ 7న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య కాలనీ నందు నూతనంగా నిర్మించదలచిన సీ.సీ.రోడ్డు పనులను అధికారులచే కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితమే ఇక్కడ డ్రైనేజీ పనులు పూర్తి చేయడం జరిగిందని, కావున నూతన సీ.సీ.రోడ్డు పనుల్లో భాగంగా ఎక్కడ ఇబ్బందులు లేకుండా పనులు చేయాలని ఆదేశించారు.అలాగే అట్టి సీ.సీ.రోడ్డు పనుల్లో భాగంగా ఎత్తుపల్లాలు సరిగ్గా చూసుకొని పనులు ప్రారంభం చేయాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,జీ.హెచ్.ఎం.సీ.అధికారులు రఫీ,ప్రజ్ఞ,గుంటి జంగయ్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యంజాల సుధాకర్,జనరల్ సెక్రెటరీ రామావత్ రవి నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్,వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ,సలహాదారులు గోపినాయక్, శోభమ్మ,హనుమంతు,నారాయణ,జాయింట్ సెక్రటరీ యాదగిరి,దేవేందర్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ పై పరువు నష్టం దావా వేసిన -- దీపా దాస్ మున్షి



మన ఊరి న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో తనపై తప్పుడు ఆరోపణలు చేసిన బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి, పరువు నష్టం దావా దాఖలు చేశారు.ఈ మేరకు కేసు దాఖలు చేయడం కోసం దీపా దాస్ మున్షి వారి తో కలిసి టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్,పార్టీ ముఖ్య నేతలు శుక్రవారం నాంపల్లి కోర్టుకు వచ్చారు. కోర్టుకు వచ్చిన వారిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, తాజాగా ఎంపీలుగా గెలుపొందిన కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దానం నాగేందర్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## మండల్ నోడల్ ఆఫీసర్ వి.కన్న నాయక్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



| జూన్ 7 న్యూస్ కొల్ల పడకల్

మన ఊరి న్యూస్ ప్రతినిధి ఈ.పద్మారావు కాపు: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.కన్న నాయక్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ప్రారంభించారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా రూపొందించిన బడిబాట కార్యక్రమం.ఇందులో భాగంగ బడి మానేసిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించనున్నారు. జూన్ 6 నుంచి 19 వరకు చేపడుతున్న బడిబాట కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు,తహసీల్దార్లు, ఎంపీపీలు,ఎంపీవోలు,హాస్టల్ వెల్ఫేర్ అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు,విలేజ్ ఆర్గనైజేషన్లు,పూర్వ విద్యార్థులు,తల్లిదండ్రులు భాగస్వాములు అవుతున్నారు.స్కూల్ నిర్వహణకు ప్రిన్సిపల్ సహకారంతో ముందుకు వచ్చిన దాతలు రోటరీ క్లబ్ సహకారంతో 10 కంప్యూటర్స్,10 బీరువా,విప్రో వాళ్ళు స్టీమ్ ల్యాబ్, రోటరీ వాళ్ళు సైన్స్ ల్యాబ్ మన స్కూల్ అభివృద్ధి కోసమే సహకరించారు.సైన్స్ ల్యాబ్ కోసం మరియు డిజిటల్ ల్యాబ్ కోసం ఎల్ఈడి టీవీ అందజేశారు వారికి ప్రిన్సిపల్ గారు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శైలజ,ప్రేమ స్కూల్ ప్రిన్సిపల్ శ్యామల దేవి మరియు టీచర్లు,వెంకన్న, డేవిడ్,పాలెంకు,అమర్నాథ్, బాబయ్య,క్రాంతి సాగర్, గ్రామ శాఖ కార్యదర్శి రమేష్ రెడ్డి,గ్రామస్తులు మోహన్ సెట్, అందుకే మన నరసింహ,గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## జూన్ 7న తెలుగు రాష్ట్రాల్లో మృగశిర కార్తె: భారీగా చేపల విక్రయాలు



మన ఊరి న్యూస్ హైదరాబాద్ జూన్ 7: మృగశిర కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్యం సిద్ధిస్తుందని కొందరు నమ్ముతారు. డిమాండ్ నేపథ్యంలో వ్యాపారులు పెద్దఎత్తున చేపలను దిగుమతి చేస్తారు. నగరంలోనే అతిపెద్దదైన ముషీరాబాద్ చేపల మార్కెట్ కు మృగశిరకార్తెకు ఒకరోజు ముందే గురువారం చేపలు పెద్ద ఎత్తున దిగుమతి అయ్యాయి. సాధారణ రోజుల్లో మార్కెట్ లో 15 టన్నుల నుంచి 20 టన్నుల చేపల విక్రయాలు జరుగుతాయి. మృగశిర కార్తె సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రా ల నుంచి 50 టన్నుల నుంచి 70 టన్నుల చేపలు దిగుమతి అవుతా యని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. రాష్ట్రంలో చేపల ఉత్పత్తి అధికం కావడంతో వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ, చేవెళ్ల జిల్లాలతో పాటు ఏపీలోని కైకలూరు, తెనాలి, ఆకువీడు ప్రాంతాల నుంచి చేపలను దిగుమతి చేసుకున్నట్లు ముషీరాబాద్ వ్యాపారి పూసగోరక్నాథ్ తెలిపారు.నిన్న గురువారం బొచ్చ, రవ్వ కిలో రూ.100 నుంచి 120కి విక్రయించారు. చిన్నసైజు చేపలు కిలో 100 రూపాయల చొప్పున విక్రయించారు. మృగశిర సందర్భంగా వీటి ధరలు శుక్రవారం పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు తెలిపారు. కొర్రమీను చేపలు కిలో రూ. 400 నుంచి 450కి విక్రయించగా మృగశిర రోజున వీటి ధరలు అధికమవుతాయని అన్నారు. గురువారం అర్ధరాత్రి నుంచే ముషీరాబాద్ మార్కెట్లో విక్రయాలు మొదలవు తాయని తెలిపారు.

## సందీప్ శాండిల్య పదవీ కాలం మరో ఏడాది పొడిగింపు



మన ఊరి న్యూస్ హైదరాబాద్ జూన్ 07: రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ జనరల్ సందీప్ శాండిల్య పదవీ కాలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఆయన పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు పొడిగి స్తూ జూన్ 7న ఉత్తర్వులు జారీ అయ్యాయి. జూన్ 1 నుంచే ఇవి అమల్లోకి వచ్చాయని సీఎస్ శాంతి కుమారి పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్ 13న ఆయన టీన్యాబ్ డైరెక్టర్గా బాధ్యతలు తీసుకున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

# విజయ్ నగర్ కాలనీ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



మన ఊరి న్యూస్ ప్రతినిది ఈ.పద్మారావు కాపు: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజీ లైన్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి అధికారులు మరియు కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విజయనగర్ కాలనీలో కొన్ని డ్రైనేజీలు మరియు సీసీ రోడ్లు గతంలోనే నిర్మించడం జరిగిందని,పెండింగ్ ఉన్న డ్రైనేజీ లైన్లను త్వరలో పూర్తిచేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.అలాగే విద్యుత్ వైర్లకు,పారిశుద్ధ్యనికి సంబంధించి మరియు వర్షం నీరు నిల్వవుండడం వంటి సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో ఉన్న సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరించాలని ఆదేశించారు.కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు ఎఇ శ్రావణి,వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్,ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్,ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, ఎస్.ఎఫ్.ఎ సుదర్శన్,సూపర్వైజర్ నరేందర్.విజయనగర్ కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్స్ పి.మురళీకృష్ణ మోహన్ మరియు కె.రఘుపతి రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.హనుమంత రావు,ట్రెజరర్ఎం .ఎస్.శ్రీనివాసరావు,జాయింట్ సెక్రటరీస్ ఎం.చంద్రశేఖర్ మరియు పి.శ్రీధర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాజ్ గౌడ్, వెంకట్ నాయక్, యాదగిరి, బాలస్వామి, పోశెట్టిగౌడ్, రవీందర్, రవి కుమార్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, రాజ్యలక్ష్మి, శ్రీలత, పర్వీన్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# జల్ పల్లీ మున్సిపాలిటి లో బక్రీద్, వర్ష కాలం పై జరిగిన సమీక్షా.సమావేశంలో మాట్లాడిన జల్ పల్లి మున్సిపాలిటి చైర్మన్ అబ్దుల్లా సాది

మన ఊరి న్యూస్ జల్ పల్లి జూన్ 7: జల్‌పల్లి మున్సిపాలిటీలో బక్రీద్, వర్ష కాలం పై జరిగిన సమీక్షా సమావేశంని ర్వహించారు. సందర్భంగా చైర్మన్ అబ్దుల్లా సాది, కమిషనర్ వాణి రెడ్డి లు మాట్లాడుతూ వర్షాకాలం లో బస్తీలలో నీరు నిలువ కుండా స్పెషల్ టిమ్ లు ఏర్పాటు చేశామని ఇప్పటికే నాలాలలో పేరుకుపోయిన మట్టి తొలగించమన్నారు, బక్రీద్ సందర్భంగా మూడు రోజుల పాటు చెత్తను ఎప్పటికప్పుడు తరలించడానికి ప్రత్యేక జె సి బి లు టిప్పర్ లతో తరలిస్తామని, జంతువుల వ్యర్థలను బ్లాక్ కవర్ లు ఖుర్బానీ ఇచ్చే ఇళ్లను గుర్తించి పంపిణి చేస్తామన్నారు, ప్రజలు బ్లాక్ కవర్ లను సంబంధిత కౌన్సిలర్ లు మున్సిపాలిటి సిబ్బంది వద్ద తీసుకోవాలని జంతువుల వ్యర్థలను కవర్ లలో వేసిబస్తి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు,బక్రీద్, వర్షాకాలం కోసం అరువై నాలుగు లక్ష లు కేటాయించమని, ఎర్రకుంట ప్రధాన రహదారి పై ఉన్న గుంతలా రోడ్డు వద్ద ప్యాచ్ వర్క్ పనులకు కూడ ఆరు లక్ష లు మంజూరు చేశామన్నారు. సమావేశానికి హాజరయిన జల్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్‌లు అందరూ బడ్జెట్ ను ఏకగ్రీవంగా అమోదించారు. సందర్భంగా జల్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాధి కమిషనర్ వాణి రెడ్డి లుమాట్లాడుతూ ఇప్పటి వరకు ఇంత బడ్జెట్ ఎపుడు కేటాయించలేదన్నారు. ముఖ్యంగా వరద ముంపు ప్రాంతాలలో వర్షాకాలంలోపు పనులు పూర్తి చేస్తామన్నారు. సమావేశంలో జల్ పల్లి మున్సిపాలిటి వైస్ చైర్మన్ ఫర్హానా నాజ్ యూసుఫ్ పటేల్,కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, మజర్‌ఆలీ, షంషుద్దీన్, జఫర్ ఖామ్, యాహియా, అలీమ్, హాసన్ షా ఫాహమీద ఆఫ్షాల్ , తదితరులు పాల్గొన్నారు.

# వేదింపులకు గురిచేస్తే కఠిన చర్యలు!:రాచకొండ సిపి డా॥.తరుణ్ జోషి

15 రోజుల్లో 76 మంది ఆకతాయిలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్:



మన ఊరి న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్: బాలికలను, మహిళలను వేధించే పోకిరిలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ డా.తరుణ్ జోషి, తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీటీం డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించే వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ వారిని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు.రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షి టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు ఈరోజు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిదిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 76 (మేజర్స్-56, మైనర్స్-20) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్.బి.నగర్ సిపి క్యాంప్ కార్యాలయం (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు) లో, కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల తేదీ 1 నుండి 15 వరకు 101 పిర్యాదులు అందినాయని, రాచకొండ విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషా విశ్వనాథ్ తెలిపారు. ఫిర్యాదుల పై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. అందిన ఫిర్యాదులలో ఫోన్ల ద్వారా వేదించినవి -15, సోషల్ మీడియా ఆప్ ద్వారా వేదించినవి- 22 నేరుగా వేదించినవి – 64. వాటిలో క్రిమినల్ కేసులు-11, పెట్టి కేసులు-47, మరియు 24 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

# జూన్ 8న సర్వసభ్య సమావేశం



మన ఊరి న్యూస్ చార్మినార్ జూన్ 7:భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో 2024 లో జరుగనున్న ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకుని జూన్ 8న శనివారం మిరాలంమండిలోని శ్రీ మహంకాళేశ్వర దేవాలయం ప్రాంగణంలో సాయంత్రం 7 గంట లకు సరసభ్య సమావేశం ఉందనిభాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గాజుల అంజయ్య తెలిపారు. జి.హెచ్.ఎం.సి. చార్మినార్ జోన్ పరిధిలోని అన్ని దేవాలయాల కమిటీ ప్రతినిధులు హాజరుకావలని అంతేకాకుండా ఈ ఏడాది తమ తమ దేవాలయాల వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను పేర్కొంటు వినతి పత్రాలను తమ వెంట తీసుకురావల్సిందిగా కోరుతున్నాము. సకాలంలో తమ వినతి పత్రాలను దేవాలయాల కమిటీ ప్రతినిధులు అందజేస్తే దక్షణమండలం జోనల్ కమీషనర్ కు కమిటీ తరపున అందజెస్తామన్నారు . దీనితో పాటు జలమండలి, విద్యుత్ కు సంబంధించిన సమస్యలు ఉంటే కూడా వినతిపత్రాలు అందజేయాలనీ అయన కోరారు .

# చేవెళ్ల ఎం పి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి సన్మానంచేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి



మన ఊరి న్యూస్ పహాడిషరీఫ్ జూన్ 7: పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి ఘన విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ చరిష్మా, కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంచితనంతో చేవెళ్ల బీజేపీ ఎంపిగా కొండా భారీ మెజారిటీతో విజయం సాధించడం జరిగిందన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎతున పాలొన్నారు.

# బార్కస్ మైనారిటీ రెసిడెన్సీయల్ జూనియర్ కళాశాల లో నిట్ ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు




మన ఊరి న్యూస్ బార్కాస్ జూన్ 7: మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు నిట్ లో కార్పొరేట్ కళాశాల లకు దిటుగా ప్రతిభ కనబరుస్తున్నారని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల (బాలురు) సెంట్రల్ ఆఫ్ ఎక్సీ లెన్స బార్కస్, ప్రిన్సిపాల్ సఫియా బేగం తెలిపారు. జూన్ 4 న ప్రకటించిన నీట్ ఫలితాలలో బార్కస్ మైనారిటీ గురుకుల పాఠశాల కు చెందిన 40 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 13 మంది ఆరు వందలకు పై మార్కులు సాధించారన్నారు, వీరికి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం బి బి ఎస్ లో సీటు ను ఉచితంగా పొందుతారని కళాశాల ప్రిన్సిపాల్ సఫియా బేగం ఒక ప్రకటనలో తెలిపాకు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల్లో సన్మానించి అభినందించారు.

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



| జూన్ 7 న్యూస్ ఖమ్మం

మన ఊరి న్యూస్ జూన్ 7: కారేపల్లి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన కన్నెబోయిన చంద్రశేఖర్ - సుజాతల కూతురు చి. మేఘన, కు పుష్పాలంకరణ వేడుక మరియు కుమారుడు చి.అనుదీప్ కు పంచ కట్టు వేడుక కార్యక్రమం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వైభవంగా జరిగింది. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు పాల్గొని చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అక్కడకు విచ్చేసిన యాదవ కుల బంధువులును ఆప్యాయంగా పలకరించి న సందర్భంలో గొర్రెల స్కాం ప్రస్తావన గురించి మాట్లాడుతూ దీనిపై జిల్లా వ్యాప్తంగా గొర్రెల పెంపకం దారుల అవగాహన సదస్సు ఏర్పాటు చేసి చర్చించాల్సిన అవసరం ఉన్నదని, త్వరలో దీనిపై కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈర్ల కోటి, ఇమ్మడి తిరుపతయ్య, కడారి ఉపేందర్, వడ్డే నాగేశ్వరరావు, పుట్ట ఉపేందర్, డేగల ఉపేందర్, లింగయ్య బుచ్చిబాబు తదితర యాదవ బంధువులు పాల్గొన్నారు.



# అగ్నిపథ్ వీరుడికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తుల

మన ఊరి న్యూస్ ప్రతినిధి వి. సచిన్ కుమార్ :కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ మండల్ నాగుల్గావ్ గ్రామంలో ఇటీవల అగ్ని వీర్ లో నాగల గావ్ గ్రామం నుంచి ఎన్నికైన, శిక్షణ పూర్తి తీసుకుని వచ్చినటువంటి ఆకాష్. నాగోరావు హరి గ్రామస్తులు గ్రామ పెద్దలు జాదవ్ విజయ్ బాబు పాటిల్ ,మాజీ సర్పంచ్ అనిల్ కుటుంబ సభ్యులు విఠోబా, నాగోరావు సంతోష్ గ్రామ పెద్దలు, యువకులు అందరు కలిసి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంలో బాబు పాటిల్ మాట్లాడుతూ యువకులు దేశ సేవలో భాగస్వామ్యం కావడం, గ్రామానికి మొదటి వ్యక్తి కావడం గ్రామస్తులు సంతోషం వ్యక్తం పేర్కొన్నారు. ఏ విధంగా మిగతా యువకులు కూడా స్ఫూర్తి పొంది మంచి విజయాలు సాధించాలని కోరారు.

# యు.ఎస్ 248 స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



మన ఊరి న్యూస్ జూన్ 7 హైదరాబాద్: యునైటెడ్ స్టేట్స్ కాన్స్ లేట్ జనరల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు హోటల్లో జరిగిన యు.ఎస్ 248 స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి ఘనంగా స్వాగతం పలికిన కాన్సిలేట్ జనరల్ జెన్నీ ఫర్ లార్సన్, యు.ఎస్ ఎంబర్సీ రేర్ అడ్మిరోల్.యు.ఎస్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.

# భువనగిరి నియోజకవర్గం పార్లమెంట్ ఎంపీగా అఖండ విజయం సాధించిన సామ కిరణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన - జెనిగే విష్ణువర్ధన్



మన ఊరి న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్: టి.యు.ఎఫ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం పార్లమెంట్ ఎంపీగా అఖండ విజయం సాధించిన సామ కిరణ్ కుమార్ రెడ్డి వారిని కలసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి,రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, తుర్కయంజాల్ జనరల్ సెక్రెటరీ అందేకర్ బాబూలాల్ ఉద్యమకారులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ పాత్రికేయ మిత్రులు దాదే వెంకట్ జన్మదిన వేడుకలు



మన ఊరి న్యూస్ ప్రతినిధి ఈ.పద్మారావు: కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయ మిత్రులు దాదే వెంకట్ పుట్టినరోజు సందర్భంగా భాగ్యనగర్ లో సీనియర్ పాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేయించి,శాలువతో సత్కరించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయ మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్,గింజుపల్లి వేణు,తెల్ల హరికృష్ణ,ఎడ్ల రంజిత్,రిషి రాజు,మారుతి సాగర్,అనిల్,సత్య,శ్రీధర్ తదితరులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు,ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు వెంకట్ మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

# ఫీజుల "పరేషాన్"




మన ఊరి న్యూస్ ప్రతినిధి వి. సచిన్ కుమార్ కామారెడ్డి జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులకు ఏటేటా భారంగా మారుతున్నాయి.పలు ప్రైవేట్ బడులు. ముఖ్యంగా కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా రుసుములను పెంచుతున్నాయి. 2024-25 విద్యా సంవత్సరంలో కొన్ని పాఠశాలలు ఏకంగా 25శాతం వరకు ఫీజులు పెంచేశాయి. కొన్ని కార్పొరేట్ పాఠశాలలు 40-50 శాతం భారం మోపుతున్నాయి. ఇప్పటికే చాలా బడులు కొత్త రుసుముల వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయగా. మరికొన్ని జూన్ 15వ తేదీ తర్వాత నిర్ణయించనున్నాయి.అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసులకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు'



మన ఊరి న్యూస్ ప్రతినిధి వి.సచిన్ కుమార్ :కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మద్నూర్ మండలం కేద్రం లో ప్రైవేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలల ముద్దని మద్నూర్ ప్రభుత్వ ఉపాధ్యా యుడు మారుతి అన్నారు. జూన్ 7న మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వ చదువుల పట్ల అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలలో మరియు విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను వారి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు మారుతి, చంద్రశేఖర్, రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డి రాష్ట్రంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలవాలి. మున్సిపల్ పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం చూపాలి: ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి



| జూన్ 7 న్యూస్ కామారెడ్డి

మన ఊరి న్యూస్ జూన్ 7 కామారెడ్డి: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య అధికారులు, మెడికల్ కళాశాల సిబ్బంది, డి ఎం హెచ్ ఓ అధికారులు, పి హెచ్ సి సెంటర్ల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది.సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి రాష్ట్రంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలవాలనీ అన్నారు. మున్సిపల్ పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం చూపాలనీ అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా చూడాలి. రానున్న వర్షాకాలంలో రోగాలు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనీ అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా సంబధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.